# మూక్ ప్రజాగలం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన శాసనసభ్యులు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి .4**
మూక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ను శాసనసభ్యుల కార్యాలయంలో ఆవిష్కరించిన శాసనసభ్యులు కొలికి పూడి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ఛానల్ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నతమైన స్థానంలో నిలవాలని నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కాంక్షించిన శాసనసభ్యులు కోలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ఛానల్ చైర్మన్ మెహర్ బాబా పాల్గొన్నారు.

# తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల ధర్నా




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 4** తిరువూరు లోని బోసుబొమ్మ సెంటర్లో సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్వాడీల ధర్నా.విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యన్నారు.జీతాలు పెంచే వరకు పోరాటం ఆగదని నినదించిన అంగన్వాడీలు.ఎన్నికల ముందు కూటమి ప్రభావం ఇచ్చిన హామీనీ నెరవేర్చాలని కోరుతూ డిమాండ్. ఇప్పటికే పలు దఫాలుగా అధికారులకు,ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతి పత్రాల్ని అందజేశాం.తక్షణమే అంగన్వాడీల హామీలను నెరవేర్చాలని లేనియెడల ఛలో అసెంబ్లీకి ముట్టగిస్తాం అని సిఐటియూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరావు.

# లక్ష్మీదేవిపల్లిలో రంగుల కేళి.. వెల్లివిరిసిన ఐక్యత

**- పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులు**



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** మండల కేంద్రంగా లక్ష్మీదేవిపల్లిలో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు వీధుల్లోకి చేరి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని పరస్పరం ఆప్యాయంగా రంగులు చల్లుకుంటూ సోదరభావాన్ని ప్రదర్శించారు.సంప్రదాయబద్ధంగా సాగిన ఈ హోలీ వేడుకలు ఐక్యతను ప్రతిబింబించాయి. ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, కొత్త ఆశలు నింపాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# 6-నెలల నుండి పెరాల్సిస్ తో బాధపడుతున్న - కృప వరానికి నిత్యవసర ఆర్థిక సహాయాన్ని అందించిన

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**

**మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:మార్చి.4**
6- నెలల నుండి పెరాలసిస్ తో బాధపడుతున్న కృపావరం కుటుంబానికి రైస్ బాగ్ నిత్యవసర సరుకులు అందించిన, మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా బృందం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ మదర రోడ్డు కు చెందిన కోట కృపావరం అనే మహిళ గతంలో అంగన్వాడీ టీచర్గా చేస్తూ అకస్మాత్తుగా గత ఆరు నెలల క్రితం పెరాలసిస్ కి గురి అయిన నేపథ్యంలో అద్దె ఇంట్లో ఉంటూ అద్దె కట్టలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో మానవ హక్కులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా.ఒక రైస్ బ్యాగును నెలకు సరిపడా నిత్యవసర సరుకులను వారి గృహానికి మెహర్ బాబా టీముతో వెళ్లి నిత్యాసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా



కృపావరం మాట్లాడుతూ నేను నా పరిస్థితిలో బాగున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా నన్ను చాలా మంది వినియోగించుకున్నారని ఈ పరిస్థితి తెలిసిన తర్వాత కూడా కనీసం నన్ను పరమర్శించడానికి రాకపోవటం శరీర కంగా బాధపడుతున్న నాకు మానసికంగా కూడా వేదనకరంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

సందర్భంగా మెహర్ బాబా మాట్లాడుతూ కృపావరం బాగున్న సమయాల్లో రాజకీయ పరంగా ఈమెను వినియోగించుకున్న టువంటి పెద్దలు రాజకీయవేతలు ఆమెకు ఆర్థికపరంగా వైద్య పరంగా ఆదుకోవాలని త్వరలోనే ఆమె గతంలో ఎంతమందికి సహకరించారో వారి సంబంధాలు ఏమిటో ఆమని ప్రశాంతంగా అడిగి తెలుసుకుంటానని ఈ సందర్భంగా ప్రకటన ద్వారా మా నవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెం ట్ మెహర్ బాబా తెలిపారు. ఈ ఆర్థిక నిత్య అవసర సరుకులు అందిస్తున్న కార్యక్రమంలో. హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ సభ్యులు నరేష్,సునీల్,బి.వి.ఆర్, ఎమ్మార్పీఎస్ నాయకులు టైటాస్ మాదాసు,సింగ పోగు రాంబాబు,చాట్ల యేసు పాల్గొన్నారు.

# కేశినేని చిన్ని లాంటి వ్యక్తి మనకు దొరకటం మన దౌర్భాగ్యం - ఎంపీ కి ఉండవలసిన హోంధాతనం చిన్నికి లేదు

**- ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి. 4**
తిరువూరులో నెమలి వేణుగోపాల స్వామి కళ్యాణం ఎంతో గొప్పగా జరిగేదిఅటువంటి కార్యక్రమాన్ని ఎంపీ కేసినేని చిన్ని చెడకొట్టారుగతంలో ఎంతో గొప్ప వ్యక్తులు మనకు ఎంపీ లుగా చేశారుఅవినీతి,అక్రమాలు,పంచాయతీలు,గుండగిరి లాంటి పనులు ఎంపీ చేస్తున్నాడుఎంపీకి ఉండాల్సిన హుందాతనం చిన్నికి లేదువేణు గోపాల స్వామి కళ్యాణం గొప్పతనన్నీ బ్రస్టు పట్టించారుజిల్లా పరువు పోయేలా చిన్ని వ్యవహరించాడు
ఎస్సీ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలో అతనిపై రుబాబు చేస్తున్నాడుఅతనికి అధికారులు సహకరించకుండా ఎంపీ వ్యవహరిస్తున్నారుహిందూ ధర్మాన్ని కాపాడుతున్నాం అని చెప్పే చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ఇప్పుడు సమాధానం చెప్పాలి అంటూ విరుచుకుపడ్డ దేవినేని గతంలో జరిగిన దసరా




మహోత్సవాల సమయంలో కూడా విజయవాడ ఉత్సవాల పేరుతో ఎంపీ అడ్డంగా దోచుకున్నాడు అమ్మవారి ఉత్సవాలు చెడకొట్టే విధంగా నీచమైన కార్యక్రమాలు ఎంపీ చేశాడుజగన్ ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఘటన జరగలేదు అన్ని వర్గాలకు జగన్ ప్రాధాన్యత ఇచ్చారు ప్రభుత్వం చేసిన తప్పుడు పనులు నిలదీస్తే వారిపై అసత్య ప్రచారాలు చేయటం కూటమి నేతలు కి అలవాటుటీటీడీ లడ్డు విషయంలో ప్రభుత్వం పరువు మొత్తం పోయిందిదేవుడు ఆశీస్సులు తమపై ఉన్నాయి వాస్తవం ఏమిటో అందరికీ తెలిసిందితిరువూరులో ఎంపీ వలన ఏ పనులు జరగక ప్రజలు ఇబ్బంది పడుతున్నా రునారా లోకేష్ వెనక ఉన్నదాన్న ధైర్యంతో చిన్ని వ్యవహరిస్తున్నాడు ఇప్పటికైనా తిరువూరు ప్రజలందరికీ ఎంపీ బహిరంగ క్షమాపణ చెప్పాలి అంటున్న దేవినేని అవినాష్

# తిరువూరు పోలీస్ స్టేషన్లో మోస్ట్ రౌడీ షీటర్లకు - హనీ ట్రాపర్స్ - బ్లాక్ మెయిలర్స్ కు - నకిలీ పోలీస్ విలేకర్- మెడలో పలకవేసి తిరువూరు పోలీస్ స్టేషన్లో ఫోటో పెట్టాలి

**- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా వాసం!**






**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.4**

తిరువూరు మండలంలో తిరువూరు పరిసర ప్రాంతాల్లో రౌడీషీటర్లు,బ్లాక్మెయిలర్లు,హనీ ట్రాపర్లు,నకిలీ పోలీస్,నకిలీ విలేకరులు,ఈ మధ్య కాలంలో ఎక్కువ అయిపోయిన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నిసార్లు పోలీసు వారు మందలించెన వారు ప్రవర్తనలలో మార్పు రాకుండా ఇంకా విచ్చలవిడిగా బ్లాక్ మెయిలింగ్ హనీ ట్రాప్ కు,నకిలీ వేషాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అటువంటి వారికి మెడలో పలకవేసి బోర్డు పెట్టి తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఫ్లెక్సీ ఫోటోలు ఏయించి అవసరమైతే ఊరు ఎంట్రన్స్ లో కూడా వీరు పరిస్థి తులు కొత్తవారికి వారిపట్ల అవగాహన అయ్యేలా ఫ్లెక్సీ బోర్డుల ను ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత, మెహర్ బాబా పోలీస్ వారికి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఈ విషయంపై త్వరలోనే వినతి పత్రాన్ని కూడా ఇస్తానని వెల్లడించారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సదాశివపురంలో కూరగాయల పంపిణీ

**ఖమ్మం జిల్లా** నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటివరకు 2 వేదికల మీద కూరగా యల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు.సదాశివపురం ఉప సర్పంచ్ నాగెల్లి పుల్లమ్మ భర్త నాగెల్లి సైదులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. అపర మేధావి దివ్యమూర్తి మాట్లాడుతూ సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్క వ్యక్తికి రావాలని, సహృదయ భావాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సమాజంలో ఎవరు వంతుగా వారు తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగెల్లి పుల్లమ్మ చిర్రా బిక్షం, సదాశిపురం గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు



